

మల్లాది రామకృష్ణశాస్త్రి

సిక్కని సిగురుల్లో పొద్దు గూటారింది.

సింతల్లితోపుల్లో సీకటి వొడిచింది. పికిలిపిట్ట పల్లకుంది. సిలక కొక్కు ముడుసుకుంది. గువ్వగూడెక్కింది. మిట్టమిడిసిలో దివ్వెలిగింది—ఏడకే, ఏవేళకే సినదాన—

సేతిగాజులు సిటిలె — సెంపకందిపోయె— మొగాన దూమెరుగు లేదు. సూపుల్లో నిగారం లేదు — ఎవరిబిడ్డానీవు.

ఏనవాడు కొలరాసినాడా—కొనివోడు కంటజూసినాడా—సీనరాలు యోగములు గాయె. కూతురా, ఎండమ్మ నీ యాత నకన్నతల్లి యిసంబెట్టెనా—కన్నతండ్రి కొడుకమ్ముజూపెనా—కూనా, మణుసులన్న యిసుగెసి, బతుకన్న యిసమేసి, కొలికి బలపం గట్టుకొని, ఏటపాయలో లోతుమూసి ఒక్కగుమకు గుమకుదమని వచ్చినావా!—ఏందమ్మకత?

ఆ...కతే! అవ్వా, సకెం సెప్పినట్టు పలికినావ్. నన్ను కన్నామె సత్తెంగనే యిసం పెట్టానన్నది—ఎందుకంటవా అయ్యకు ఒకేలు యిడిసినోడు—తమ్ముడు లాటోడు—తలకు మాసినోడు. వన్నెలుసుకుంటవన్న సట.

పదికరువులు నిలుసున్న పళాన బయాన యిచ్చెనే తాళికట్టేకట్టంగ సేపపిల్ల కొసులు ముట్టజెప్పుతనన్నడే—ఏం, తీపు దగల్లిందా!

నిన్ను ఆడికిట్టాకి మానసంబెట్టె—మానినంది, మా అమ్మ—సయ్యాన మాయమ్మ.

కాకులు దన్నంగ గద్దలుదన్నంగ పల్లె పాడూ దుమ్ములెరిగిన బతుకు ఆడిది. మణుసుల్లో మణిసి కాడు. నరుల్లో నరుడు కాడు. వడీదిని తలెత్తుకు తిరగలేడు. సాకీడు కాడు, జోడు కాడు. ఆడు—నా కేల నేఅంటిని, మాయమ్మ ససేమిరా—అనె.

నీమాట మార్చుకో—అని గడ్డమంటి బతిమిలాడినా—ఒసేపిగిడీ నీబుద్ధిమార్చుకో అని ఛెళ్లు సేసింది—యిసమన్నా తాగను కాని అందుకొల్లనంటిని. అట్టనే తాగమంది. గన్నేరు పసరుదీసి యిచ్చింది. కాని నోట పట్టలేకపోతిని. (గండసేదు—యిసం—అమ్మ కూసంత పక్కారట్టుకు రాయే అంటిని. సకొలు మనె. పాకబోతూ పక్కారకావాలా అని, మాడున మొట్టె—బతుకో పాడో తీయంగ గడిసిపాయె—అట్టనే కన్ను మాయనీ అంటిని—పక్కారకు పైసా ఏడది అని మా అవ్వ మోరాయించె—మా అయ్య నడిగినా—ఎందుకనె —అంటుకంటిని.

అప్పుడెంత రగడాయె—ఆ మణిసి మాయమ్మ కొప్పసిగ అంకించుకొనె—ఏమే అబిసీ, నాబిడ్డను అంత కొరుసాకగ సేరమిచ్చి నాకం సే—నాకూన పదికొసులేనా పలికేది—అని లెక్కసి కొసుకో తపిచ్చె,

మాయమ్మ కుయ్యోమొనంగా కూలేసి—నన్నీడ్చుకుని పోయె.

ఏడకు?—ఆ మేష కాడికి—ఏమేషంటావా—ఓ ముసిలి జలపాలాయన ముక్కులిరిగిన అంబో తల్లె లోగిలి కంబాని కొనుకుని యికిలిస్తూ కూకుని ఉంటదే—అద్దది—ఆ మేడః ఆ చింబోతు మా అయ్యకు ఎరికేనంటవా— కాదు — ఫుంతలో, నాకో దిబ్బ మొగవోడు తగిలినాడు—మా అయ్య వోలకం సూసి—ఏంది కథ ఎంగుకట్ట పడుసును గుజాతవ్ నీకేం గావలె యీ గుజ్జు అంటూ మాట కలిపినడు.

మా అయ్య మాతబిగింపుమీదుండడు. ఆడు మాటసేసుకోంగనే పోరా సేపీ, అన్నట్టు తలిసిరినాడు—కొని, పువాకు పాయ సేతికియ్యంగనే. సప్పుడినాడు.

కూటికి నూకలేవు — నూకలికి రూకలేవు. మరి బగవంతుడు సెప్పి నవ్వాలన్నా బతికోలిగంది! పంతకు బోతుండ—నన్నడు మా అయ్య.

పరుకో—

సేతనే ఉందిగా—

నికొక్కనా—

కాక — మరేందను కుంటవ్. యెన్న గాచిన సెయ్యి—

మాగ బేసమూ.

సొంతసామ్మె—కట్టుకున్నదాని కడుపు సుట్టింది—యింత లెక్క సేపి, యేపుసేసనా—

అటనే – అట్టానే–కూతురికి కూడెట్టి, సెడి అమ్ముకుంటుండ కన్న మాట—

అసెంతకూత, మడిసి, సెత గాని శెటికి వర దనుబోతడు గాని,–మన కమామిషు నీ కెరిక లే–పైసా యొకెసి పరకగుంజాకు నే మొగోడి వరొహ్యావ్–ఏమనుకుంటుండవో.

ఓరి నీ యాలికడుపున కవలపిల్లలుట్ట!–సెయ్ దిరిగిన వోడవే–సరి, సెప్పేదో మాట!

నీ వుచ్చుకుంటవా—

నాకుండ తోంబ సాలకనా – కలిసొస్తే నేనూ ఓ రెండుగాళ్లు సేసుకుందమని–సెప్పొద్దూ మన్లోమాట–నాకీ యాపారంలో లగువూ బిగువూ తమాం దెలును. సిపలైన ఖామంద్ కాడకు తోడకపోతా–నీవు చూప్ మందు, ఐసా వైసా నేం జూసుకుంట...

—ఇట్టా. ఆ మడుసులిద్దరూ కూసబలు కక్కని, నన్ను కొంచుపోయిన్ను: అకడ ఆజా లపాలోడు, ఎగజూసి దిగజూసి జబ్బపటి సూసి, సెంపలు పిండసూసి–యికిలించినాడు: అల్లూ అల్లూ నాకు యినుకోరాకుండ గుస గుసలాయి రూకలు ఎన్నుకుండగు. అవ్వా, గొడ్డు నమ్ముకున్నట్టు బిడ్డ నమ్ముకున్నడు–మా అయ్య–పొన్లే కడుపునో మంట కౌన రానిమంటగదా – యింక ముప్పొద్దులూ నా పేగు జెప్పకుని ఉసకునిలో సునుకుని యేడీ యెన్నునా దింటగు. పేనంగుకన్లే–పోతూ పోతూ, మా అయ్య, నా మొగం కేసి సూసెరాదా!–యొలుండమని సెప్ప రాదా–నిన్నో నీడకు సేర్సిన – ఆమడిసిని నమ్ముకుని సల్లంగ బతకమని అనరాదా–ఉహూ–అవలాన్నే, మడిసినా మాకునా, అని కుమిలిపోయిన.

కౌని, అవ్వా–ఆజాలపాలాయన – మణిసి కాడు–దేవుడు: నేనట్టా గుసుగు–గుసుగు మంటూ కూలిపోంగా, ఆ అయ్య, నా కాడ కొచ్చి, మీసం సెయ్యేసి, యెక్కెక్క నవ్వినడు – బిడ్డా అన్నడు – బగమంతుడు మమ్మల్ని ఒంటికెక్క పచ్చుల్ని చేసినడు. నటింట తోటికట్టులా – సేతిబిడ్డ సెత్తలా యిటానే ముమ్మారు బిడ్డల్నిచ్చినన్న– కాని, నీడ నుండంగనే సెయ్యాబువ్వ కంటపట్టంగనే – బిడ్డలకు పుట్టరాని బుద్దు లుటుకొచ్చినయ్–సేతి కందిండదట్టుకొని, ఎగిరిపోయిన్రు. ఆ బతుకులకంతే ప్రాపతం అనకుండ యిప్పటికి ఏకీ సాలాయె–యింక మాకీ గంతరబింతర కూసనుకున్న–కాని బిడ్డా–నేనూరకున్నా దైవం ఊరకుండలా–నిన్నిచ్చినాడే – అన్నడవ్వా –

యింటెవి గంద – నన్ను కన్నోడు–బిడ్డా అని, ఒతుకున్నంత లెక్క పిలవాల్సి నోడు–అమ్ముకుంటడా, ముక్కు మొం ఎరగని మడిసి–బిడ్డా అంటడా–ఏం దవ్వా యీ యిసితిరం–నాకు మతోయింది–ఆలక ల్లాడిపోయిం – ఆ అయ్యపాదా లట్టుకున్న అవ్వా, పుట్టిబుద్దెరిగినాక, మాఅయ్యిట్టా పిలవలా, మా అమ్మిటా పలవలా, అకలే అమ్మా, అని గొంతు సించుకుంటే మాయమ్మ మూకుడులో, ఎండు మెతుకులురాల్ని నీద దమ్ముపాకతే అని మొత్తేది–నాకు ఏడు పొస్తే, మా అయ్య నడుమిరగదన్నేవోడు: కూడు లేక ఎట్టా బతుకుతానయ్యా–దగమొ పైంది–అయమ్మ, నాయమ్మ నడుకోక్కని తినేదాన్ని–అంగుకూ మా అయ్యకు గోస ముటుకొచ్చి–తాను మా రాజంట సేనకుక్క దింటే తనకు తలొంపులంట–గుంజకు కట్టి పడేసిండు–అయ్య పెట్టాడాయె–అడుక్కు తినద్దంటడాయె–నీలుదాగి బతికినానయ్యా...

అని గోడు సెప్పకుంటూ గోలెట్టిన: ఆ అయ్య కన్నుదడని గావురుమన్నడు. అవ్వా ఆకడ మారాజుబిడ్డల్లే బతికిన. కడుపు నిండకూడాయె, కంటినిండ నిదరాయె–బంతిపువ్వల్లె ఏపుదేలినా–

కౌని, అవ్వా, నూరు లేని, సుట్టుగుడిసెలో పుట్టి, నీడలేని బతుకు బతికిన నిప్పచ్చరం దాన్ని నాకా మేలు ఎక్కలా – ఆ అయ్య, ఆతల్లి తీరమాడబోయినోరు – తిరిగి లోగిలి సేరుకోలేదు పెద్దేటిలో, మునకవేయంగనే గంగమీనేసుకుపోయిందట. సింకపాతను నేను మిగిలిన–మురిగన్తె, నాకు కూడేది, నీడేది—

సుట్టపోళ్లంట – లోగిలి కమ్ముకున్న రు – అసెంపాపమో అవ్వా, మునలోడు–ముత కోడు, నన్ను సూసీ సూడంగనే యికిలింపులు గావు యికయికలు గావు – నిదరోదమని, ఓమూల పండుకుంటే – పరువుమాలిన కూత గూసిరి–సేయి అంకించుకుని – ధూత్తెరీ అంటిని–తన్ని తగిలేసిరి–ఏడకుబోయేది.

ఒకడు: 'ఏమ్ ! – ఏమిటా మ్మాయి వంక అలాచూస్తావ్!'

అతడు: 'అది నా కళ్ల నడుగు బ్రదర్ !'

ఈ మాట విని గూబ చెల్లు మనిపించాడు మొదటివాడు.

అతడు: 'ఏమ్–ఎందుకయ్యా అలా కొడతావ్.'

ఒకడు: 'అది నా చేతినడుగు బ్రదర్ !'

ఇది విని వెంటనే అతడు నల్ల కళ్ళజోడు పెట్టుకున్నాడు. ఆకొట్టినవాడు చేతులు పాంటు జేబుల్లో దాచుకున్నాడు.

ఎండనుబడి ఎండిన–ఎవడికాడు ఎగాదిగ సూసేవోడే.–సీకటిలో దాక్కున్న–బిగిలూడే వోడు–తానా కీర్పుకపోయె–అవ్వా, కెతిరంత ఒక్క నరకం అనుకో–నలుడికిలో రగడెం తావే సింగం సివ్వంగి మెకగవ్వా–బస్తీలో నరమానవుడికన్న అవి పాపజాతి కౌనవ్వా–పొద్దోడకంగనే – అయ్యను తోడు కొచ్చి, నన్నప్పగించిరి–మల్లీ పాటు మొద లాయె–మా అయ్య నన్నేడకో గుంజుకపో తుండె–అమ్ముకుతిండమని–నా బతుకింతే గంద అనుకుండ – అయ్యా. ఆమారాజు కాడ రూక లుచ్చుకుంటివే–నీ సొమ్ము ఆరికిస్తివే – మల్లీ ఎటా అమ్ముకుంటవయ్యా–అంటిని–మా అయ్య సాచి ఒకటుచ్చుకున్న డు–నీకిది దగమం కాదయ్యా అంటిని – రెండుచ్చుకున్నడు – సుక్క మిగున్నదేమో మడిసి తూగుతు న్నడు: నా మొగాన తుబుక్కు మన్నడు. అవ్వా, నాకూగం వచ్చె–అజీవాన్నొక్క తోపుగొసిన–కూలిపోయిండు–పడుకుచ్చు కున్న

అవ్వా–కన్నవోడు అమ్ముకుంటడా – బిడ్డా అని సేరదీసిన మారాజు నీటకలిసి పోతడా–యింక ఆడకూతురు ఎట్టా బతకాలి. లోకు నూకుకుందమనుకున్నా–మూడు మునకలేస్తే ముప్పు సెలిపోతుంది గద–ఏమం టవు—...

—ఓసి కూనా, బతకమంటనే–నరమానవు డుండె–ఎవడే, ఆడకూతురికడుపున పుట్టినోడే,–మనం ఎతి పెంచినోడే–జోల పాడితే నిదురోయేవాడే. బిడ్డా – మనం సాకిన గొరెపొటేలుకు కొమ్ముల్ దిరిగి దూకుడు నే సే— ఎదిరిపోతామా—సేటుండ లెటి మేపిన పుంజు, కొక్కొరాయిగా తన్నబోతే సెదిరిపోతమా–ఎన్ని ముక్కపుగుక్క, సెత్తడేసే బుద్ది – సెంపలేసుకుని సీయొత్తి మొక్కితే దానిగుణం మారుతుందా – సెప్పిన కొట్టాలే గాని – నరంలేని నరమానవుడూ అంతే మంచికిబోయి–మా అయ్యవురా అంటే అమ్ముకుడిండు – మనసోయిందిరా – సక్కనోడా అంటే – కాళ్లకాడ కూతే నిగపాయ ఒడిసి పట్టుకుంటడు

నిన్ను నమ్ముకుంటినో అంటే – లోకువ జేసి బూతుకూత కూస్తడు–నీ సిత్తమంటే సేయి సురుతడు మనం కస్సుమంటే సేయెసలాం గొడతడు – పోరా బచ్చా అంటే – బేగం సాహెబా అంటడు – బద్మాష్ అంటే సెబాస్ అంటడు–అదీ వాడి పుటక – ఆ వాడి బుద్ది – కూనా – ఆడకూతురికి–ఓ కంటి యొన్నెలుండాలి, ఒక కంటకత్తులుండాలి గొంతులో కోయిలుండాలి, కోరలుండాలి – ఒక సేత పవ్వాపాతే – ఒక సేత నూరిన బాకూ–అట్ట బతకాలి–గుబుల్ దిప్పి నరమానవుడు–మనకు గులామ్; మాలిక్ కాదు కూనా – ఫికర్ నయ్ – యిది యాదుంచ బతుకు.